శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్ వ్యాధి నివారణపై డీఎంహెచ్ఓ కార్యాలయం నుండి సంతపేటలో ఉన్న గుప్తా పార్కు వరకు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి రోజు మన జీవనశైలిలో మార్పు, ఆహారపు అలవాట్లలో మార్పులతో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. సరైన వ్యాయామంతో శారీరక, మానసిక ఉత్సాహాన్ని పొందవచ్చన్నారు. ప్రతిరోజు కొద్దిసేపు సైకిల్ తొక్కడంతో దేహానికి తగినంత శ్రమ వస్తుందని, దీనితో చాలా వరకు క్యాన్సర్ రాకుండా నియంత్రించవచ్చన్నారు. సైకిల్ తొక్కడంతో శారీరక, మానసికంగా ఉన్న ఆరోగ్య సమస్యలు దూరం అవుతాయన్నారు. సైకిల్ తొక్కడంతో ప్రతి మనిషికి గాఢ నిద్ర పడుతుందన్నారు. దాంతో ఎంతో కొంత ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఈ ర్యాలీలో ఎన్‌సీడీ విభాగం, మోడల్ హైస్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు, బి.శ్రీనివాసరావు, డిఈఎంఓ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి గండారపమ్మతల్లి ఉత్సవాలు



**చేజర్ల, ఫిబ్రవరి14ప్రభాతవార్త:** చేజర్ల గ్రామదేవత గండారపమ్మతల్లి ఉత్సవాలు మూడురోజులపాటు నిర్వహించనున్నట్లు గ్రామ ఉత్సవ కమిటీ పేర్కొంది .చేజర్ల గ్రామదేవత గండారపమ్మతల్లి ఆలయాన్ని పునర్నిర్మించారు. సుమారు 100సంవత్సరాల పైగా చరిత్ర కలిగి ఉన్న ఈ ఆలయాన్ని గత ఏడాది గ్రామస్తులు పునర్నిర్మించారు. ఈ ఆలయానికి సంబంధించి ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం నుంచి నిర్వహించనున్నారు . బుధవారం సాయంత్రం 6గంటలకు విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, అమ్మవారికి కుంకుమార్చన, ప్రసాద వితరణ, 16న విశ్వక్సేనపూజ , పుణ్యాహవచనం, అభిషేకం, కుంకుమపూజ, శాంతిహోమం, మధ్యాహ్నం 12గంటలకు చేజర్ల రెడ్డీస్‌యూత్ ఆధ్వర్యంలో అన్నదానం, సాయంత్రం 6గంటలకు అశ్వత్‌నారాయణ కళ్యాణం, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రామోత్సవం, 17న మధ్యాహ్నం 3గంటలకు గ్రామ పొంగళ్ళు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. గ్రామస్తులంతా పూజాదికార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు .

## భృంగీశ్వరసేవ గ్రామోత్సవాన్ని దర్శించుకున్న భక్తులు



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణంలో వేంచేసి యున్న శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) ఆలయం కుంభమాస తిరునాళ్ళ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ భృంగీశ్వర సేవ అలంకారాన్ని చేశారు. పట్టణంలోని పురవీధులలో రాత్రి స్వామి వారి భృంగీశ్వరస్వామి గ్రామోత్సవాన్ని భక్తులు దర్శించుకొని తరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కావలి వాస్తవ్యులు రఫీ ఆర్కెస్ట్రా వారిచే మధురభక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆలయ శ్రీ శివగామిని సమేత ఆనందనటరాజస్వామి వారి సాంస్కృతిక సేవా సంఘం సభ్యులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## వ్యాయమంతో పరిపూర్ణమైన ఆరోగ్యం : డాక్టర్ ప్రతిమ



**సంగం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సంగం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ ప్రతిమా తెలిపారు. జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుత .ప్రతి ఒక్కరు క్యాన్సర్‌పట్ల అవగాహన కలిగి నిత్యం ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకుంటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు.
ప్రతి ఒక్కరికి వ్యాయామం చాలా అవసరమని తెలిపారు.
అదే విధంగా మద్యం ,పొగత్రాగడం మానుకోవాలని చెప్పారు. స్దానిక పిహెచ్‌సి నుండి బస్టాండ్ కూడలి వరకు వైద్యసిబ్బంది,విద్యార్డులు సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు.

## ఉదయగిరి సబ్‌రిజిస్ట్రార్ సస్పెన్షన్

**ఉదయగిరి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ఉదయగిరిలోని సబ్‌రిష్టార్ కార్యాలయ అదికారి వెంకటరమేష్‌ను జిల్లా రిజిష్టార్ అధికారులు సస్పెండ్ చేశారు.సీతారామపురం మండలానికి చెందిన సర్వేనెంబర్ 1లోని 434 ఎకరాల మేత పోరంబోకు భూమిని శ్రీనివాసులురెడ్డి దొంగ పత్రాలు సృష్టించి పది ఏకరాల భూమిని కాజేశారు.ఈ భూమికి సంబంధించిన హక్కు పత్రాలు లేకుండా కోర్టు వారిని తప్పుదారి పట్టించి కోర్టు వారి ద్వారా భూమి హక్కులు ఉన్నట్లుగా ఉత్తర్వులు తెప్పించుకున్నారు. కోర్టు ఉత్తర్వులు ప్రకారం సబ్‌రిజిష్టార్ వెంకట రమేష్ 10 ఏకరాల మేత పోరంబోకు భూమిని ఏలాంటి ఆన్‌లైన్ తనీఖిలు లేకుండా రిజిస్ట్రేషన్‌చేయడంపై జిల్లా అధికారులు విచారణ జరిపి కేసులు నమోదు చేసి విచారణకు ఆదేశించారు.

# చంద్రబాబుది రెండు నాలుకల ధోరణి



**వెంకటాచలం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు రెండు నాలుకల ధ్వంధ్వ వైఖరి వ్యవహరిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని ఇసకపాళెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళవారం మంత్రి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుంటే దానిని చూసి ఓర్వలేక చంద్రబాబునాయుడు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నారని, టీడీపీ పార్టీ 2024 లో బంగాళాఖాతంలో కలవడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజల వద్దకే నేరుగా సంక్షేమ పథకాలు అందించడం, ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించే దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉత్తేజాన్ని నింపిందన్నారు. ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తి స్థాయిలో మేనిఫెస్టోను మూడున్నరేళ్లలోనే పూర్తి చేశామన్నారు. ఇచ్చిన హామీలకు అదనంగా ప్రజలకు కోవిడ్ కారణంగా అనేక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా రాజీ పడకుండా పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో జగనన్న లేఅవుట్‌లు ఏర్పాటు చేసి ప్రతి పేదవానికి సొంతింటి కల సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఊహించని విధంగా అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లలా భావించి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఇసకపాళెం గ్రామంలో మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుస్మిత, సర్పంచు అడపాల ఏడుకొండలు, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, ఈదగాలి ఎంపీటీసీ వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జిల్లాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడంతో పాటు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, నెల్లూరు లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లాలో జరిగిన ఎన్నికల విజయవంతానికి ఏ విధంగా కృషి చేశారో అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా పకడ్బంధీగా, నిస్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రశాంతంగా పకడ్బంధీగా నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించామన్నారు. అందుకు అనుగుణంగా సంబంధిత నోడల్ అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని నోడల్ అధికారులు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలు, ఎన్నికల నియమావళి అమలు, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, ఎన్నికల సిబ్బందికి శిక్షణ, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ పేపర్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్స్‌ల సేకరణ, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, స్ట్రాంగ్ రూమ్స్, మైక్రో అబ్జర్వర్‌ల నియామకం తదితర అంశాలకు సంబంధించిన నోడల్ అధికారులు నిర్దేశించిన విధంగా ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 129 పోలింగ్ కేంద్రాలను, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నెల్లూరు లోకల్ అథారిటీస్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు పరిచేందుకు ఎంసీసీ, అకౌంటింగ్ టీమ్స్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవసరమైన శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులతో పాటు భద్రతా ఏర్పాట్లను కూడా పటిష్టంగా చేపట్టాలన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల నుంచి సిబ్బంది వివరాలు తెప్పించుకుని ఎన్నికల విధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, సూక్ష్మ పరిశీలకులను నియమించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జరగబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు నోడల్ అధికారులందరికీ కేటాయించిన విధులను తప్పక పాటించాలన్నారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, సెబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మీ, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా భీమేశ్వరస్వామి ధ్వజారోహణం



**సంగం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** సంగం మండలం వంగల్లు గ్రామంలోని భీమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అత్యంత వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం జరిగింది. ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు అర్చకులు ద్వజపఠం ఎగురవేశారు. భక్తులు ద్వజారోహణం అనంతరం కొడిముద్దను ప్రసాదంగా తిన్నారు. ఈకార  ్యక్రమంలో ఉభయకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



**కోవూరు ఫి బ్రవరి 14 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపలి  ్లలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, కందాడ పృద్వీరెడ్డి కలిశారు. కొద్దిసేపు ముఖ్యమంత్రి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో పలువిషయాలు చర్చించారు

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం



**ముత్తుకూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆదాని కృష్ణపట్నం పోర్టు కొర్పొరేట్ ఆఫర్స్ హెడ్ ఏకేపిఎల్ ఘంటా వేణుగోపాల్ రావు అన్నారు. మంగళవారం ముత్తుకూరు మండలంలోని ఈదురు రామచంద్రారెడ్డి మెమోరియల్ క్లబ్‌లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించారు. మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, ముత్తుకూరు ఎస్సై శివకృష్ణారెడ్డి, స్థానిక వైసీపీ నేత ఈదు రామ్మోహన్‌రెడ్డి కలిసి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘంటా వేణుగోపాల్‌రావు మాట్లాడుతూ మా తండ్రి గంటా సాంబశివ రావు జ్ఞాపకార్థం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారులకు బహుమతితో పాటు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ముత్తుకూరు ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ వాలీబాల్ పోటీలు జిల్లా స్థాయిలో 45టీములు పాల్గొంటాయన్నారు. వారందరికీ వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా 17వ తేదీన బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయి క్రీడా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు కూడా సహకారం అందిస్తారన్నారు. అనంతరం వైసీపీ నేతలు ఈదురు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు నావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నవీదు, వెంకటేశ్వర్లు, గండవరం సూరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల వైపు చూడని గ్రామ రెవెన్యూ అధికారులు

- అంతా తహసీల్దారు కార్యాలయంలోనే తిష్ట
- ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు, ప్రజల ఇక్కట్లు
- సచివాలయంలో కానరాని వీఆర్వోలు



**సైదాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సైదాపురం మండలంలో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారుల తీరు రాను రాను ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. మండలంలోని సచివాలయాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కొంతమంది గ్రామ రెవెన్యూ అధికారులు క్యాంపులు, అధికారుల సమీక్షల పేరుతో తహసీల్దారు కార్యాలయంలోనే తిష్ట వేసి విధులకు దుమ్మా కొట్టి కాలయాపన చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విధులకు హాజరవుతున్నట్లు రికార్డులలో చూపి క్షేత్ర స్థాయిలో నిర్వర్తించాల్సిన విధులను నిర్వర్తించకుండా నిర్లక్ష్య ధోరణిలో కాలం వెళ్లదీస్తున్నారని ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. కుల, ఆదాయ, ఆధార్ నమోదు, పొలం పాసుపుస్తకాలు తదితర వాటికి సంబంధించి నమోదుకు గ్రామ రెవెన్యూ అధికారుల సంతకం తప్పనిసరి. అయితే వీఆర్వోలు సచివాలయాలకు సరిగా రాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ తహసీల్దారు కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రతి శాఖ అధికారులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ మండల అధికారుల పర్యవేక్షణ సరిగా లేనందున వీఆర్వోలు వారికి నచ్చినట్లు రావడం, నచ్చినట్లు వెళ్లడం చేస్తూ ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని ప్రజల వద్ద నుంచి గట్టిగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదైనా పని కావాలంటే తహసీల్దారు కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వీఆర్వోలు గ్రామాల వైపు కన్నెత్తి చూడకుండా తహసీల్దారు కార్యాలయంలో తిష్ట వేయడంతో చాలా వరకు ప్రజలు సచివాలయాల చుట్టూ తిరిగి వెనుదిరుగుతున్నారు. జగనన్న ఆశయానికి తూట్లు పొడుస్తూ విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ రెవెన్యూ అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ రాపూరమ్మ తల్లి మహా కుంభాభిషేకానికి అంకురార్పణ



**రాపూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** రాపూరు గ్రామ దేవత అయిన శ్రీ రాపూరమ్మ తల్లి మహాకుంభాభిషేకానికి మంగళవారం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంశాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి పుట్టింటినుండి సారే తేచ్చే కార్యక్రమాన్ని వెలుగోటి వంశస్థులు నిర్వహించారు. అనంతరం స్వస్తి వాచనం, భగవత్ ప్రార్ధన, గణపతి పూజా పుణ్య హవచనం, రక్షా బంధనం, ఋత్విక్ వరుణం, మృత్యంగ్రహణం, నిర్వహించారు. రాత్రి 8 గంటలకు అమ్మవారి విగ్రహానికి జళాధివాసం, నివేదన, మంగళ నిరాణం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## విగ్రహాన్ని తగులపెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం:** ఆంధ్రకేసరి, టంగుటూరి.ప్రకాశం పంతులు విగ్రహాన్ని తగులపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి. భువనేశ్వర్‌ప్రసాద్, కప్పిర.శ్రీనివాసులు, మన్నెం. పెంచలనాయుడు, కువ్వారపు. బాలాజీలు మంగళవారం మద్రాసు బస్టాండు వద్ద ఉన్న విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆంధ్రకేసరికి అత్యున్నత గౌరవాన్నిచ్చి ఆయన జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆయన విగ్రహాన్ని తగలబడిందన్నారు. తగులపడిన విగ్రహాన్ని ఏ మేరకు తగులపడిందో తెలియకుండా ఎన్నికల కోడ్ పేరుతో ముసుగు వేశారని ఆరోపించారు. ఈ ఘటనతో మహనీయుల పట్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలైందన్నారు. అంబేద్కర్, పొట్టిశ్రీరాములు, ప్రకాశంపంతులు లాంటి త్యాగమూర్తులు ఓటర్లను ఏ విధంగా ప్రభావితం చేస్తారని ముసుకులు కప్పారని ప్రశ్నించారు. రోజు చెత్త వాహనాలకు పెట్టే జగన్ పాటలు మాత్రం ఓటర్లను ప్రభావితం చేయవాని నిలదీశారు. జగన్ పాటల ప్రచారానికి ఎన్నికల కోడ్ వర్తించదాన్నారు. తగులబడిన విగ్రహం స్థానంలో తక్షణమే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కప్పిర.రేవతి, పుట్ట.అజయ్, ఆకుల.హనుమంతురావు, పసుపులేటి.మల్లిఖార్జున, తానే.మస్తాన్, కె.పెంచలయ్యచౌదరి, సుభాన్‌బాషా, భార్గవరామ్, రంగాచారి.వెంకటేష్, సాయి, తిరుపతి, నిర్మల్, వేణు, శ్రీనివాసరావు, సుధఅరుణ్, విస్సా.రామచంద్రరావు, చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాణిని హత్య చేసిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం:** తాడేపల్లిలోని సీఎం జగన్ ఇంటికి కూత వేటు దూరంలో గంజాయి మత్తులో ఒక దుర్మార్గుడు కళ్ళు లేని రాణి అనే ఆడబిడ్డను అతి కిరాతకంగా నరికి చంపితే మహిళా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా జగన్ నామజపం చేస్తోందని, ఆమెని హత్య చేసిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె రూరల్ నియోజకవర్గంలోని పడారుపల్లిలో భూలక్ష్మి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి, మత్తు మందులతో భావితరాలను వాటికి బానిసలుగా చేస్తూ దోచుకుంటున్న జగన్ దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ని మత్తు పదార్థాల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు ఏవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్‌కే సాధ్యమని ధ్వజమెత్తారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు, ఆడబిడ్డలకు, ఆఖరికి కళ్ళు లేని, ఇళ్ళలో ఉన్నవారికి కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ అధికారంలోని వచ్చిన అనంతరం దిశా చట్టమని ఊదరగొట్టడం తప్పితే ఆ చట్టం ద్వారా ఇప్పటికి జరిగిన దాదాపు 2వేల అత్యాచారాలు, హత్యలు చేసిన ఏ ఒక్కరికైనా శిక్ష పడిందా అని ఆమె ప్రశ్నించారు. ఒక్కరికైనా దిశా చట్టంతో శిక్ష వేసి ఉంటే ఇప్పుడు ఇంతటి దారుణం ఒడిగట్టేదాని పనబాక మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో ఆడబిడ్డలకు ఇళ్ళలో ఉన్నా రక్షణ కరువైపోయిందని ఈ సంఘటనతో అర్థం అవుతోందన్నారు. కిరాణా దుకాణాల్లో కూడా విచ్చలవిడిగా రాష్ట్రంలో ప్రభుత్వమే గంజాయి అమ్ముకుంటూ దోచుకుంటుందని ఆమె ఆరోపించారు. ఇకనైనా జగన్ మహిళలకు రక్షణ కల్పించి రోదనకు గురి కాకుండా ఉండాలని హితవు పలికారు. రాణిని దారుణంగా హత్య చేసిన దోషిని తక్షణమే శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మీ అరాచకాలు ఎంతోకాలం కొనసాగవని త్వరలోనే వైసీపీని ప్రజలే సాగనంపే కాలం దగ్గరలోనే ఉందన్నారు.

## మేలుజాతి దూడల ఉత్పత్తికి సహకరించాలి



**కోవూరు,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** జిల్లాలోని పాడి రైతులు సెక్స్‌డ్ సెమన్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని మేలుజాతి దూడల ఉతనపత్తికి సహకరించాలని డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య అన్నారు. కోవూరులోని కొత్తూరులో ఉన్న డీఎల్‌డీఏ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1620 పశువులకు, గేదెలకు సంబంధించి ఈ సెక్స్‌డ్ సెమన్‌ను ఉపయోగించాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 1072 పశువులకు ఉపయోగించడం జరిగిందన్నారు. ఇపనపటివరకు రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో కోవూరు మూడవ స్థానంలో ఉందన్నారు. త్వరలో ఈ మేలు జాతి దూడల ఉత్పత్తికి గానూ ర్యాలీలు, దూడల ప్రదర్శనలు, మూడు నెలలు నూడి దాల్చిన పశువుల ప్రదర్శనను ఏరాఅ్పటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సెమన్‌కు సంబంధించి రైతులు రూ.500 చెల్లించాలని, రెండు సాఆర్లు నూడి కట్టనిచో వారు కట్టిన 500 తిరిగి వారికి చెల్లించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మేలుజాతి దూడల ఉత్పత్తికి రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని పాడి పరిశ్రమ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వసంతరాయలు ఉన్నారు.

## వైద్యసిబ్బంది సైకిల్ ర్యాలీ

**సీతారామపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండలంలోని హెల్త్‌మేళాలోని భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్య క్రమంలో డాక్టర్ రవికుమార్ మాట్లాడతు సైకిల్ తొక్కడం వల్ల ఉల్లాసంగా ఉండవచ్చునని, గుండెజబ్బులు నివారించవచ్చునని క్యాన్సర్‌ను ఓడించవచ్చునని ,అధిక క్యాలరీలను కరిగించి కొలస్ట్రాలను తగ్గించుకోవచ్చునని, ప్రజలలో అవగాహన కల్పించడం జరిగింది.ఈకార్యక్రమంలో డాక్టర్ స్వప్న ,సిహెచ్ఒ బి మంజులా,ఎంపిహెచ్ఇఒ షేక్ అబ్దుల్ మజీద్, హెల్త్ అసిసె ్టంట్ ఓ .శేఖర్‌రాజు,శ్రీనివాసులు,తిరిపాల్‌రెడ్డి,దుగ్గిరెడ్డి,ఎఎన్‌ఎంలు,ఆశావర్కర్లు పాల్గోన్నారు.

## బైజ్యూస్ ట్యాబ్‌ల వినియోగాన్ని పరిశీలించిన ఎంఇఒ



**ఉదయగిరి ఫిబ్రవరి14ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంఇఒ షేక్ మస్తాన్ వలి సందర్శించారు.ఈ సందర్భంగా 8 వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బైజ్యూస్ ట్యాబ్స్‌ను విద్యార్థులు వినియోగిస్తున్నారా లేదా అన్న విషయంపై పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు బైజ్యూస్ ట్యాబ్స్‌ను ఏ విధంగా ఉపయోగించాలి అనే విషయంపై విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించామన్నారు.8 వతరగతి విద్యార్థులందరు బైజ్యూస్ ట్యాబ్స్ నందు గల కంటెంటు ఉపయోగించుకోవాలని విద్యార్థులందరు ట్యాబ్స్‌ను కచ్చితంగా ఉపయోగించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ గౌస్‌భాషా,సిఆర్‌పి తదితరులు పాల్గోన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పై అవగాహనా ర్యాలీ



**వింజమూరు,ఫిబ్రవరి14ప్రభాతవార్త:** వింజమూరు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక వివేకానంద కళాశాల విద్యార్థులతో కలసి చాకలికొండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై సైకిల్ ర్యాలీ ఫర్ హెల్త్ అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు . ఈసందర్భంగా డాక్టర్ మురళీధర్ క్యాన్సర్‌వ్యాధి గురించి అవగాహన కల్పించి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈకార్యక్రమంలో వివేకానంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దూరు శివకేశవరెడ్డి ,సిహెచ్ఓ గిరికుమారి, సూపర్‌వైజర్లు షబ్బీర్, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి, సంపూర్ణ , అమరజ్యోతి, పిహెచ్‌ఎన్ జయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గురవయ్య, చిన్నయ్య, సుగుణ, రాధ , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై దాడులు



**జలదంకి, ఫిబ్రవరి14, ప్రభాతవార్తః** కావలి స్పెషల్ ఎన్ఫర్సుమెంటు బ్యూరో ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం జలదంకిలో బెల్ట్‌షాపులపై దాడులు నిర్వహించారు.ఈసందర్భంగా దారా విజయకుమారి నివాసంలో నిల్వవుంచిన 11అక్రమ మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు.సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసిన నేపద్యంలో ఈప్రత్యేకదాడులు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలియజేశాడు.అక్రమ అమ్మకాలు చేపట్టిన మహిళపై కేసునమోదుచేసి న్యాయస్తానంలో హాజరుపరచామని ఆయన వివరించాడు.ఈదాడులలో తన సిబ్బందితోపాటు మహిళాపోలీసులు పాల్గొన్నారని, ఎవరైనా అక్రమమద్యం,నాటుసార,గంజాయిలాంటి మత్తుపదార్దాల విక్రయాలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించాడు.

## ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలి



**సైదాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పించాలని ఏపీడీ శ్రీహరి తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ శ్రీహరి మాట్లాడుతూ జాబ్‌కార్డులు కలిగిన వారికి ఉపాధి పని కల్పించి కూలీల శాతం మరింత పెంచాలని తెలిపారు. అదేవిధంగా ఉపాధి పనులకు వచ్చిన కూలీలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పనులు నిర్వహించాలని తెలిపారు. ఎవరైనా పనులకు రానియెడల వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలను ఉంచుకోవాలి



**సైదాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను తప్పనిసరిగా వాహనదారులు అందుబాటులో ఉంచుకోవాలని సైదాపురం ఎస్ఐ పి.నాగబాబు తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని జువ్వలగుంట సమీపంలో మంగళవారం ద్విచక్రవాహనాలను తనిఖీచేసి సరైన పత్రాలు లేనివాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వాహనదారులు కచ్చి తంగా సరైన పత్రాలు ఉంచుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెల్మెట్ ధరించాలని, లేని పక్షంలో జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీ



**సైదాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బంది క్యాన్సర్‌పై మంగళవారం సైదాపురంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జనార్థన్ మాట్లాడుతూ రోజూ సైక్లింగ్ చేయడం వలన క్యాన్సర్‌తో పాటు కొన్ని రకాలైన మానసిక వ్యాధులు నివారించవచ్చని తెలిపారు. వీటితో పాటు శరీరం యొక్క ఆరోగ్యం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. సైదాపురం ఎస్ఐ నాగబాబు మాట్లాడుతూ పిల్లలు సైక్లింగ్, వ్యాయామం చేయడం వలన వారి శారీరక ధృఢత్వం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులరెడ్డి, బీహెచ్‌ఎన్ పుష్పమ్మ, సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్‌లు బాబు, పెంచలసుబ్బయ్య, ఏఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలతో అల్లాడుతున్నాం



**కలిగిరి,పిబ్రవరి14, ప్రభాతవార్త;** ఏవస్తువు కొనాలన్నా ఏదైనా తినాలన్నా అధిక ధరలతో అల్లాడిపోతున్నాం ఈరాష్ట్రానికి ఇదేంకర్మఅంటూ తెలుగుదేశం నాయకులు విమర్శించారు.ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో బాగంగా తెలుగుదేశంపార్టీ పార్టీ మంగళవారం కలిగిరి మండలంలో నాగసముద్రం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అనంతరం ప్రభుత్వం ప్రజలపై వడ్డిస్తున్న అధిక ధరలు ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో విజయం సాధించారని అనంతరం ప్రజలపై మోయలేని భారంతో ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. అందుకే ఈ ప్రభుత్వం చెట్టిన ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలలోని తీసుకెళ్లేందుకే తెలుగుదేశం ప్రభుత్వం జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ఇదేంకర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలమేరకు కలిగిరి మండలంలో ఈ కార్యక్రమం చేపట ప్రజలను పార్టీ పరంగా చైతన్యవంతులను చేయడం జరుగుతుందన్నారు.టిడిపి కలిగిరి మండలాధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంచేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యమ్రంలో మండల నాయకులు చీమల తాతయ్య, కల్లూరి చంద్రమౌళి,దేగా మాల్యాద్రి,గంగిరెడ్డిపాళెం సర్పంచి మాదవ,దామవరపు వెంగయ్య,నర్సాల మాల్యాద్రి,రత్నయ్య,ఎర్రగుంట్ల రాజశేఖర్,నందిపోగు హజరత్తయ్య, రాజశేఖర్,బొగ్గవరపు వేణుతదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్‌బోర్డు నూతన కమీటి సమావేశం



**ఉదయగిరి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో వక్ఫ్‌బోర్డు నూతన కమీటి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వక్ఫ్‌బోర్డు డైరక్టర్ గడియాల్సియజ్ఞాని మాట్లాడుతుఎస్‌పేట దర్గా పీఠాదిపతి అఫీజ్ భాషా విషయంలో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.అతని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అంశాన్ని పార్టీతో పార్టీ మంత్రులతో శాసనసభ్యులతో సంబంధాలు పెదుతు వార్తలు రావడం బాధాకరమని తెలిపారు. జరిగిన అంశాలపై విచారణ జరుగుతునందువల్ల మేమే ఏమి వ్యాఖ్యానించడం లేదని అన్నారు.వ్యక్తిగత వ్యవహారశైలికి రాజకీయానికి ముడిపెట్టడం సరైన విధానం కాదని తెలపడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి నూతన కమీటి జిల్లా అద్యక్షులు ,ఉపాద్యక్షులు,ఇతర కమీటి సభ్యులు,పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం 22న



**వింజమూరు,ఫిబ్రవరి14ప్రభాతవార్త:** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 22న జరుగుతుందని ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు .మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి అధ్యక్షతన ఉదయం 10గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కావున ఈ సమావేశానికి జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్‌మెంబర్లు , మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందన్నారు .

## నేడు మనుబోలుకు వ్యవసాయ శాఖ మంత్రి రాక



**మనుబోలు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనుబోలు కోదండరాంపురం డిపిఆర్ కళ్యాణమండపానికి బుధవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. సచివాలయ కోఆర్డినేటర్లు, గృహ సారథుల శిక్షణా తరగతులకు ఆయన విచ్చేస్తున్నట్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డి కార్యాలయం నుంచి సమాచారం అందజేశారు. మనుబోలు రెండు సచివాలయంలోని కోకన్వీనర్లు, వాలంటీర్లు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

## క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**కలువాయి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలువాయి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు సురేంద్రబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగిందని సురేంద్రబాబు తెలిపారు.ప్రతి ఒక్కరు క్యాన్సర్‌పట్ల అవగాహన కలిగి నిత్యం ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకుంటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆయన తెలిపారు. అదే విధంగా మద్యం ,పొగత్రాగడం నిషేదించాలని అన్నారు.స్థానిక పిహెచ్‌సి నుండి బస్టాండ్ కూడలి వరకు విద్యార్థులు,వైద్యసిబ్బందితో సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ రామకుమారి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి ప్రభుత్వ ఉద్యోగ సంఘ నూతన కమిటీ ఎంపిక



**వింజమూరు ,ఫిబ్రవరి14ప్రభాతవార్త:** వింజమూరు తాలూకా పరిధిలోని కలిగిరి, కొండాపురం, వింజమూరు మండలాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులుగా శ్రీనివాసులు పర్యవేక్షించారు. కమిటీ అధ్యక్షులుగా చాకలికొండ పంచాయతీ కార్యదర్శి ఎ.శ్రీనివాసులురెడ్డి, వింజమూరు తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ షేక్ శిరాజ్ కార్యదర్శిగా , కోశాధికారిగా వింజమూరు ఆర్‌బికె విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎ.రమణయ్య, కె.కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా ఒ.వి.నారాయణ, పి.గ్లోరీ రాజ్‌కిరణ్, బి.రామిరెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన వారిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులుఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పరిష్కార మార్గాలు, విధినిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారాలు , పలుసమస్యలపైన చర్చించారు. కార్యదర్శి శిరాజ్ మాట్లాడుతూ మూడు మండలాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయి నాయకుల దృష్టికి తీసుకెళతానన్నారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ నాగరాజు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సోషల్‌మీడియా అభినందనలు



**వింజమూరు, ఫి బ్రవరి14ప్ర భాత వార్త:** వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి సోషల్‌మీడియా కన్వీనర్లు, కో-కన్వీనర్లు నిబద్ధతతో పనిచేసి ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు మండలానికి ఎంపికైన సోషల్ మీడియా కన్వీనర్లు, కోకన్వీనర్లు ఎమ్మెల్యేను కలిసి అభినందించారు. మండలంలో సోషల్‌మీడియా కన్వీనర్లుగా, కో-కన్వీనర్లుగా నియమించినందుకు బాధ్యతగా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి గెలుపుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించిన విధంగా పనిచేసి పార్టీ విజయపతాకాన్ని ఎగురవేస్కాం దుకుతమవంతు కృషి చేస్తామన్నారు. ప్రతిపక్షం చేసే విమర్శలను తిప్పికొడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వివరిస్తూ ముందుకుసాగారు .ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ అంకినపల్లి నర్సింహారెడ్డి, లెక్కల సుధాకర్‌రెడ్డి , వింజమూరు మండల కన్వీనర్ పెసల శివశంకర్‌రెడ్డి, కో-కన్వీనర్లు షేక్ జిలానీబాషా, జి.సాంబశివరావ్, ఎనిమిరెడ్డి కొండలరావ్, ఎల్.వంశీకృష్ణారెడ్డి, వడ్లమూడి రవి, పల్లా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీ ఎంపిక



**వింజమూరు,ఫిబ్రవరి14ప్రభాతవార్త:** మండలం పాస్టర్ల ఫెలోషిప్ నూతన కమిటీని మంగళవారం మండలంలోని చింతలపాళెం ఏసుక్రీస్తు ప్రార్ధనా మందిరంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. గౌరవా ధ్యక్షులు ఎం. ఏసు దాసు, అధ్యక్షులుగా పి.బాలసు బ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శిగా ప్రభు కుమార్, కోశాధికారిగా పౌలు,కమిటీ సభ్యులు వి.జయరాజ్, వినయ్ కుమార్,ప్రభాకర్, విజయ్‌కుమార్, ఎం.భాస్కర్, కె.సురేష్, ఐజయ్య, మేరీజ్యోత్స్న,అబ్రహాం పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని ప్రభుత్వం



**సీతారామపురం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయి తీలో టిడిపి నాయకులు "ఇదేంఖర్మ" కా ర్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు మాట్లాడుతు పెరిగిన ధరలు వైసిపి వైఫల్యాల గురించి వివరిం చారు. ఎస్‌సి కార్పోరేషన్ రుణాలు నిలిపివేశారని ఆయన విమర్శించారు.ప్రభుత్వం ఉద్యోగులకు సరిగా జీతాలు కూడ ఇవ్వలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని వారు ఎద్దెవ చేశారు.ఈ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయి వున్నారని వారు పేర్కున్నారు. 2024లో టిడిపి ప్రభుత్వం రావడం తద్యమని వారు జ్యోసం చెప్పారుపబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదినారాయణ,ఎస్‌సిసెల్ కార్యనిర్వాహకులు,నేలటూరు జాషువా, నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేషనల్‌హైవే అప్‌గ్రేడ్ పై కేంద్రం సానుకూల స్పందన



**నెల్లూరు,ఫిబ్రవరి14 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు మీదుగా వెళ్లుతున్న ప్రస్తుత జాతీయ రహదారి -16(ఎహెచ్45)ను నాలుగులైన్లనుండి 6లైన్ల రహదారిగా అప్‌గ్రేడ్ చేయ్యాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గత సంవత్సరం నవంబరు 1వ తేదీన కేంద్ర రోడ్డు రవాణా, రహదాలు మంత్రిత్వశాఖ మంత్రి నితిత్ గడ్కరీని లేఖద్వారా కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్రం లేఖద్వారా ఆయనకు లిఖితపూర్వక జవాబును అందజేసింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతు నగరంనుండి ప్రయాణించే నేషనల్ హైవే సుమారు 17 కిలోమీటర్ల మేర ఉంటుందని కోవూరు నుండి నగరం వరకు నాలుగులైన్ల రహదానిని 6 లైన్లుగా అప్‌గ్రేడ్ చేయ్యాలని కోరటం జరిగిందన్నారు. 2004 లో నేషనల్ హైవేస్ అథారిటి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ రోడు నిర్మించటం జరిగిందన్నారు. దీనిని అప్‌గ్రేట్ చేయటంలో భాగంగా గొలగమూడి జంక్షన్ బ్లాక్ స్పాట్, నెల్లూరు టి జంక్షన్ బ్లాక్‌స్పాట్, సుదరయ్య కాలనీ బ్లాస్ స్పాట్, లను గుర్తించి వీటిని సర్దుబటు చేయటానికి 2022లో పిఈసి మెడల్ ఇవ్వటం జరిగిందన్నారు. 6లైన్ల బైపాస్‌ను ప్రక్రియ ప్రతిపాధనను పరిశీలించేం దుకు డిపిఆర్ కన్సల్టేషన్ నిమించటం జరిగిందని కేంద్రం తెలియజేటం సంతోషమన్నారు. త్వరిత గతిన పనులు పూర్తిచేయ్యాలని ఆయన కోరారు.

## మధ్యహ్నా బోజనంలో అవకతవకలు జరిగితే సహించేదిలేదు

### - ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు



**బుచ్చి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** పిల్లలకు పెట్టే మధ్యహాన్న బోజనంలో అవకతవకలు జరిగితే సహించేది లేదని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు హెచ్చరించారు. రేబాల గ్రామంలోని హైస్కూల్‌లో ఆయన మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డితో కలిసి మధ్యహ్నా బోజనం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మధ్యహ్నా బోజనంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అద్భుతమైన మెనుకి నిదులు ఇస్తున్నారని అన్నారు. అలాగే కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పిల్లలకు పెట్టే బోజనంలో చిన్న తప్పు జరిగినా సహించరని చెప్పారు. రేబాల హైస్కూల్‌లో మధ్యహ్నా బోజనం ఇంకా రుచిగా చేయాలని, పిల్లలకు కడుపు నిండా బోజనం పెట్టాలని ఆయన సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలలో మధ్యహ్నా బోజనం పరిశీలించునన్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** మండలంలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నిర్ణయించిన పోలింగ్ కేంద్రాల్ని మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ, బిట్రగుంట ఎస్ఐ చినబలరామయ్యలు మంగళవారం తనిఖీ చేశారు. మండలంలోని విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వీరి తనిఖీలో భద్రత, సౌకర్యాల కల్పనపై చేయాల్సిన ఏర్పాట్లు గురించి చర్చించారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, నగదు వితరణ



**కావలి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన నల్లపరెడ్డి సాయిసౌమ్యరెడ్డి, ప్రవీణ్ దంపతుల కుమార్తె హన్వికమైర మొదటి పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, నగదు వితరణ చేశారు. కావలి పట్టణం కొత్త శివాలయం వెనుక నివాసం వుంటున్న ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన ఆటో డ్రైవర్ శ్రీనుకు, అలాగే ముసునూరు గిరిజన కాలనీలో వుంటున్న పుట్టు దివ్యాంగుడు అంకమ్మరావులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, మందుల ఖర్చులకు వెయ్యి రూపాయల నగదు సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర అందజేశారు. అనంతరం సురేంద్ర మాట్లాడుతూ దాతలు నల్లపరెడ్డి సాయిసౌమ్యరెడ్డి, ప్రవీణ్ దంపతుల కుమార్తె హన్వికమైర మొదటి పుట్టిన రోజు సందర్భంగా నిత్యావసర వస్తువులు, నగదు అందజేయడం సంతోషంగా వుందన్నారు. చిన్నారి హన్వికమైరకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగులు మాట్లాడుతూ తాము పడుతున్న కష్టాలను చూసి సంయుక్త సేవా సంస్థ ద్వారా సహాయం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డిబిఎస్ కళాశాలలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం



**కావలి రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** డిబిఎస్ కళాశాల 14వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగశవారం కళాశాల ఆవరణలో కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు మొక్కలు నాటా రు. అనంతరం ఆయన మాట్లాడారు. నేటి కాలుష్య వాతావరణంలో పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం ఒక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. కళాశాల 15వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు తమ బాధ్యతను తెలియజేయడం జరిగిందన్నారు. కళాశాల సెక్రటరీ డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబు మాట్లాడుతూ పచ్చని మొక్కలు సంజీవని వంటివని పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ మొక్కలు కాలుష్య వాతావరణాన్ని రూపుమాపి మనుషుల జీవన ప్రమాణాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి జి.రమేష్‌బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌బీకే సేవలు రైతులు ఉపయోగించుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు తమ పంటలను కోసే సమయంలో రైతు భరోసాత కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ప్రస్తుత సీజన్‌కు సంబంధించి వివిధ శాఖల అధికారులు, రైతులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కోసిఇన తర్వాత ఆరబెట్టి 17 శాతం తేమ ఉంటే పుట్టికి 17,710 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా రైతులు మిల్లర్ల దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదని, నేరుగా ఆర్‌బీకేల దగ్గరకు వస్తే అక్కడి నుంచి ఏ మిల్లుకు వెళ్లాలో ఆన్‌లైన్‌లోనే నమోదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గోతాలు కూడా సంబంధిత ఆర్‌బీకేలతోనే రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. హమాలీ ఖర్చు, రవాణా ఖర్చు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్రసాద్, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

## నూరుశాతం ఫలితాలపై ప్రత్యేక దృష్టి



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రానున్న 10వ తరగతిలో సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూరుశాతం ఫలితాలు సాధించడమే ధ్యేయంగా పెట్టుకోవడం జరిగిందని ఏఎస్‌డబ్ల్యూ మనోజ్ తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తమ పరిధిలోని కోవూరు, పాటూరు, ఇందుకూరుపేట , తోటపల్లిగూడూరు, సంక్షేమ వసతి గృహాలకు సంబంధించి 75 మంది 10వ తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీనిని సంబంధించి ముందురోజే సంబంధిత సంక్షేమాధికారి ట్యూటర్లు ప్రత్యేకంగా విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రతి రోజూ వేకువజామునే 10వ తరగతి విద్యార్థులకు స్టడీ క్లాసులు పేట్టేలా చచర్యలు తీసుకుంటున్నామన్నారు. వారికి ప్రత్యేకంగా టీ , స్నాక్స్ కూడా అందజేస్తున్నామన్నారు. గతంలో తమ సాంఘిక సంక్షేమ వసతి గృహం నుంచి ఒక విద్యార్థి మాత్రమే ట్రిబుల్ ఐటీ సీటు సాధించడం జరిగిందని, ఈ సంవత్సరం కనీసం 5 సీట్లు సాధించేలా ప్రణాళికలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే మూడు మండలాల సంక్షేమాధికారులకు పదిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

## మోపూరులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

**అల్లూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని నార్తు మోపూరు హరిజనవాడలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీద గిరిధర్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో మధ్య తరగతి ప్రజలు పూర్తిగా సంక్షేమ పథకాలకు దూరమయ్యారన్నారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారైందన్నారు. రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. వృద్దాప్య పింఛన్లలో కోత పెడుతున్నారన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్నంటాయన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే అందరికి న్యాయం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాసులరెడ్డి, విడవలూరు దశరథరామిరెడ్డి, అలగర రమణయ్య, కావలి జగన్మోహన్‌రావు, చెంతాటి రాజశేఖర్‌బాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహాన్ని తగులపెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రకేసరి, టంగుటూరి.ప్రకాశం పంతులు విగ్రహాన్ని తగులపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, కప్పిర.శ్రీనివాసులు, మన్నెం.పెంచలనాయుడు, కువ్వారపు.బాలాజీలు మంగళవారం మద్రాసు బస్టాండు వద్ద ఉన్న విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఆంధ్రకేసరికి అత్యున్నత గౌరవాన్నిచ్చి ఆయన జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆయన విగ్రహాన్ని తగలబడిందన్నారు. తగులపడిన విగ్రహాన్ని ఏ మేరకు తగులపడిందో తెలియకుండా ఎన్నికల కోడ్ పేరుతో ముసుగు వేశారని ఆరోపించారు. ఈ ఘటనతో మహనీయుల పట్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం బట్టబయలైందన్నారు. అంబేద్కర్, పొట్టిశ్రీరాములు, ప్రకాశంపంతులు లాంటి త్యాగమూర్తులు ఓటర్లను ఏ విధంగా ప్రభావితం చేస్తారని ముసుకులు కప్పారని ప్రశ్నించారు. రోజు చెత్త వాహనాలకు పెట్టే జగన్ పాటలు మాత్రం ఓటర్లను ప్రభావితం చేయవాని నిలదీశారు. జగన్ పాటల ప్రచారానికి ఎన్నికల కోడ్ వర్తించదాన్నారు. తగులబడిన విగ్రహం స్థానంలో తక్షణమే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కప్పిర.రేవతి, పుట్ట.అజయ్, ఆకుల.హనుమంతురావు, పసుపులేటి.మల్లిఖర్జున, తానే.మస్తాన్, కె.పెంచలయ్యచౌదరి, సుభాన్‌బాషా, భార్గవరామ్, రంగాచారి.వెంకటేష్, సాయి, తిరుపతి, నిర్మల్, వేణు, శ్రీనివాసరావు, సుధఅరుణ్, విస్సా.రామచంద్రరావు, చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆర్థిక ప్రణాళిక అవసరం




**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రైతులు బ్యాంకులు అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడమే కాకుండా డిజిటల్ సాంకేతికతపై కూడా అవగాహన చేసుకోవాలని ఫైనాన్షియల్ లిటరసీ జిల్లా కోఆర్డినేటర్ వి. రవిశంకర్ అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీలో మంగళవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోతనసవాల సందర్భంగా రైతులకు ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ఖాతాదారులు నియంత్రణ సంస్థల నుంచి మాత్రమే రుణాలు తీసుకోవాలన్నారు. ఏపీవై ప్రధానమంత్రి జన్‌దన్ యోజన వంటి పథకాలపై రైతులు అవగాహన చేసుకుని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డులు, మొబైల్ బ్యాంకింగ్ సేవలపై కూడా రైతులు అవగాహన చేసుకుని సొంత డేటాను ఉపయోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో డిజిటల్ రూపే, వర్చువల్ కార్డులు రాఆనున్నాయని, వాటిపై కూడా రైతులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా యువత స్వయం ఉపాధి రంగాలపై అవగాహన చేసుకునేందుకు వెంకటాచలం మండలంలోని స్వర్న భారత్ ట్రస్టులో వారికి అవసరమైన శిక్షణను అందిస్తున్నారని, వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఇపనపటివరకు తమ సొసైటీ లో ఏర్పాటు చేసిన బ్యాంక్ ద్వారా రైతులకు బంగారు రుణాలపై మూడు కోట్ల మేర రుణాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీసీసీ కోవూరు బ్యాంక్ మేనేజర్ సుధాకర్, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి , రైతులు, తదితరులు ఉన్నారు.

## సైక్లింగ్ చేయుట వలన అనేక ప్రయోజనాలు



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఇనమడుగు వైద్యాధికారి డాక్టర్ ఎస్. రవిబాబు ఆధ్వర్యంలో క్యాన్సర్ పట్ల అవగాహన , సైక్లింగ్ చేయుట వలన ఏ విధమైన ప్రయోజనాలు చేకూరుతాయో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండరాల బరువు పెందపొందించుటకు, అధిక బరువు తగ్గించుటకు ఈ సైక్లింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా అధిక ఒత్తిడి తగ్గి మానసికంగా, దృడంగా ఉండవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దీంతో పాటు రక్తపోటు కూడాఅ ఘననీయంగా తగ్గుతుందని, ఒక గంట సైకిల్ తొక్కడం వలన 450 నుంచి 750 వరకు క్యాలరీలు ఖర్చు అవుతామన్నారు. దీని వవలన మంచి నిద్ర, మనిషి ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. సైక్లింగ్ చేయుట వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని, ఆరోగ్య పరిరక్షణ కొరకు సైక్లింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.


### గ్రామ పంచాయితీ కార్యాలయము, మోడేగుంట

కోవూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2023 **టెండరు ప్రకటన** తేది 14.02.2023

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, మోడేగుంట గ్రామ పంచాయతీ 2023-2024 సం॥నకు చెందిన ఈ క్రింది షెడ్యూల్ లో తెలిపిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరులో పాల్గొనదలచిన వారు తేది 25.02.2023 శనివారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00గంటల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ప్రకారము ఆయా ఐటముల ఎదురుగా చూపిన ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలుచేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఇతర వివరములు కార్యాలయం పనిచేయువేళలలో తెలుపబడను.

| వ.నెం. | టెండరు వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | తేది 01.04.2023 నుండి 31.03.2024 వరకు గ్రామ పంచాయితీ ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహణకు ప్రతి నిత్యం (1) ఒకరు మరియు పి.డబ్ల్యూ.యస్ స్కీము ఆపరేటర్ (1) ఒకరు చొప్పున మొత్తం (2) ఇద్దరిని సరఫరా చేయుటకు కాంట్రాక్టు పద్ధతిలో కాంట్రాక్టర్ల నుండి టెండర్లు దాఖలు చేయుటకు ఆహ్వానించడమైనది. (షరతులు వర్తించును). GO MS NO.551, Dt.27.03. 1999 మరియు GO MS NO.57, Dt.13.02.2019 నిబంధనలకు లోబడియుండవలెను. | 600.00 |

సం/- ఎ.బ్రహ్మయ్య, పంచాయితీ కార్యదర్శి, మోడేగుంట గ్రామ పంచాయితీ.


## ఇళ్ళు తొలగిస్తే ఊరుకోం



**నెల్లూరు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం** ప్రత్యామ్నాయం చూపకుండా గచ్చు కాలువ ప్రాంతంలోని ఇళ్ళు తొలగిస్తాంటే చూస్తూ ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని రామలింగాపురం, నేతాజీ స్కూల్ వెనుకాల ఉన్న గచ్చు కాలువ ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి పర్యటించి, అక్కడి నివాసితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అధికారులు ఎలాంటి నోటీసులు అందించకుండా వేరే చోట నిర్వాసితులకు కనీసం స్థలం కూడా చూపించకుండా వారి ఇళ్ళను ఎలా తొలగిస్తారన్నారు. ఇళ్ళు ఖాళీ చేయాలని సచివాలయ ఉద్యోగులు అక్కడ కాలనీవాసులకు చెప్పడంతో, వారు కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డిని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న కోటంరెడ్డి హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకున్నారు. నగర ఇన్‌చార్జ్ అక్కడి నుండే అధికారులతో మాట్లాడారుప. రోడ్డు విస్తరణ సాకుతో ఇళ్ళు తొలగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. వేరే చోట స్థలం చూపించి వారు ఇళ్ళు నిర్మించుకునేదాక ప్రభుత్వం నుండి సాయం ఇప్పించిన తరువాత మాత్రమే ఇళ్ళని తొలగించాలన్నారు. బాధితులకు తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో గెలిపించేందుకు నువ్వు ఇచ్చిన హామీ మరిచిపోయావా అనిల్ అని కోటంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తంభి.సుజన్‌కుమార్, పుట్ట.అజయ్‌రెడ్డి, ఎద్దు.మహేష్, సురేంద్ర, సుశీలమ్మ, లత, కుమార్, రాజ్యలక్ష్మి, చిరంజీవి, లోకేష్, అనిల్, సుధాకర్ పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా కో కన్వీనర్‌గా నరేష్‌గుప్తా



**సంగం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** సంగం మండలం వైసిపి సోషల్ మీడియా కో కన్వీనర్‌గా జెండాదిబ్బకు చెందిన ఉప సర్పంచ్ గుర్రం నరేష్‌గుప్తాను పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈసందర్భంగా నరేష్‌గుప్తా మాట్లాడుతు నాపైన నమ్మకంతో నన్ను సోషల్ మీడియా కో కన్వనర్‌గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి, మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డికి, మండల నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డికి, జడ్‌పిటిసి రావుల లక్ష్మీకి, మండల సచివాలయాల కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డికి వైసిపి నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సంక్షేమపథకాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి పార్టీ అభ్యున్నతికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తామన్నారు. 2024లో పార్టీ విజయం కోసం, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయం కోసం శక్తి వంచనలేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు.

## జూదగృహంపై సెబ్ ఆకస్మిక దాడి



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలోని డొంక ప్రాంతంలో మంగళవారం సెబ్ .జాయింట్ డైరెక్టర్ , పోలీస్ బృందం, కోవూరు సెబ్ అధికారులు సంయుక్తంగా జూద గృహంపై దాడులు చేపట్టారు. ఈ సందర్భంగా 14 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 95 వవేలు నగదు, 9 మోటార్ సైకిళ్లు, 11 మొబైల్ ఫోన్లనరు స్వాధీనం చేసుకోవడం జరిగిందని కోవూరు సెబ్ సీఐ నరహరి తెలిపారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌లో అప్పగించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్పై టి. శ్రీనివాస్, పోలీసులు పాల్, శ్రీనివాస్, మస్తానయ్య, వీవీ రాజు, తులసి, సుమతి, ఎంఆర్‌కే రాజు, జేడీ పోలీస్ బృందం సభ్యులు ఎస్పై బాల కృష్ణ, పోలీసులు సురేష్, హరి, వాసు, విజయ్‌లు ఉన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అప్పుల్లో అగ్రస్థానం



**కోవూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో వ్యవసాయ వృద్ధిరేటు దేశంలోనే అగ్రస్థానంలో ఉండగా.. నేడు వైసీపీ ప్రభుత్వంలో రైతుల కుటుంబాల సగటు అప్పుల్లో అగ్రస్థానంలో ఉందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పరిస్థితి కొనబోతే కొరివి.. అమ్మబోతే అడివిగా మారిపోయిందన్నారు. ఒకవైపు పెరిగిన సాగు ఖర్చులు, మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక రాష్ట్రంలో రైతులు అప్పుల పాలయ్యారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ నిధి ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి గురించి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి బాగ్వద్ ఖరోడా పూర్తిగా విశదీకరించారన్నారు. దేశంలోని రైతు కుటుంబాల సగటు అప్పు ఎంత ఉందో రాష్ట్రాల వారీగా వివరించారన్నారు. దేశంలోని రైతు కుటుంబాల సగటు అప్పు 74,221 ఉంటే మన రాష్ట్రంలో మాత్రం 245554గా ఉందన్నారు. దీనిని బట్టి దేశ సగటు కంటే మన రాష్ట్రంలో 231 శాతం అధికంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఇస్కపల్లిలో హెల్త్ క్యాంప్

**అల్లూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ఇస్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం జరిగిన హెల్త్ క్యాంప్‌లో డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత ముఖ్యఅతిధిగా విచ్చేశారు. అనంతరం చంద్రబాబునగర్‌లో జరిగిన హెల్త్ క్యాంప్‌లో ఆమె మాట్లాడుతూ క్యాన్సర్, క్షయ వంటి వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని టెలి మెడిసన్ గురించి అవగాహన కల్పించారు. తదనంతరం క్యాన్సర్ అవగాహనలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నవీన్‌కుమార్, పిహెచ్‌ఎన్ రాణమ్మ, సూపర్‌వైజర్లు అరుణమ్మ, టి.కృష్ణయ్య, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.



## ప్రయోగశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెటు ్టకుని ముఖ్యమంత్రి ప్రతి నియోజకవర్గంలో వ్యవసాయ ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి సేవ లను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అమరావతి వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వై వీ మురళీ అన్నారు. కోవూరులోని అగ్రి ల్యాబ్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ల్యాబ్‌లో రైతులకు సంబంధించిన ఎరువులు , విత్తనాలు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వాటి నివేదికలను రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ డీలర్ల కు విత్తనాలు, ఎరువులు కూడా ఈ ప్రయోగశాలల్లో పరీక్షలు చేయించుకోవచ్చని, అయితే అందుకు వారు తగు రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు తమకు సంబంధించిన ఎరువులు, విత్తనాలను నా ణ్యతా పరీక్షలను ఈ ల్యాబ్‌లో చేసుకునే ముందు సంబంధిత మండల వనయవసాయాధికారిణి ద్వారా పం పాలన్నారు. రాష్ట్రంలో తొలి దశలో 80 ల్యాబ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలినవి రెండు, మూడు దశల్లో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో రైతులు ఇటువంటి పరీక్షలు చేయించు కోవాలంటే వ్యయప్రయాఆసలతో ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఈ అగ్రి ల్యాబ్‌లను ఏర్పాటు చేసి అందులో మంచి శిక్షణ చపొందిన ల్యాబ్ అసిస్టెంట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో ఇప్పటివరకు 112 విత్తనాలకు సంబంధించిన పరీక్షలు, 36 విత్తనాలకు సంబంధించిన పరీక్షలను నిర్వహించి నివేదికలను సంబంధిత రైతులకు అందజేయడం జరిగిందన్నారు. ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌లో పరీక్షలకు సంబంధించిన అన్ని యంత్ర పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత, వ్యవసాయాధికారిణి కమల కుమారి, తదితరులు ఉన్నారు.

## రెయిన్‌బో స్కూల్‌లో ఫుడ్‌పెస్టివల్ ఫంక్షన్



**బుచ్చి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని రెయిన్‌బో స్కూల్‌లో ఫుడ్‌పెస్టివల్ ఘనంగా నిర్వహించారు. పిల్లలు, తల్లిదండ్రులు రకరకాలు ఆహారపదార్థాలు తీసుకొని వచ్చి ప్రత్యేకంగా అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ టి.చిట్టిబాబు, కె .దినకర్‌బాబు మాట్లాడుతు యుకెజి నుండి 5 వరకు విద్యార్థులు ఫుడ్‌పెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారని, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఇందులో విద్యార్థులకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. విద్యార్థును ప్రోత్సహిస్తు తల్లిదండ్రులు ఇస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. విద్యార్థులు బయట ఫుడ్ తినడం మానివేయాలని తల్లిదండ్రులు పంపించిన మంచి ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. కోలహలంగా ఫుడ్‌పెస్టివల్ నిర్వహించారు. ఈకార యక్రమంలో వైస్ ప్రిన్సిఫల్ రామారావు, విక్కిరాయ్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరంజీవి యువత జిల్లా అధ్యక్షునిగా "మార్కెట్ సురేష్" ఎంపిక



**నెల్లూరు,ఫిబ్రవరి14 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షునిగా మార్కెట్ సురేష్ నియ మితులైయ్యారు. హైదరాబాద్‌లోని అఖిలభారత చిరంజీవి యువత గౌరవాధ్యక్షులు కొణిదల నాగబాబు నివాసంలో మంగళవారం సురేష్‌కు నియామక పత్రాన్ని ఆయన అం దజేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతు జిలా ్లవ్యాప్తంగా ఉన్న మెగా అభిమానులను ఏకం చేసి యువ తను మరింత బలోపేతం చెయ్యాలని కోరారు. నూతన జిల్లా అధ్యక్షులు సురేష్ మాట్లాడుతు తమపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎంపికల చేసిన నాగబాబుకి ధన్య వాదాలు తెలిపారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిల బెట్టుకుంటానని, మెగా అభిమానులను ఏకం చేసి ఒకే తాటిపై నడిచేలా చేసేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చా రు. మెగా అభిమానులకు ఎటువంటి ఆపద వచ్చినా తా ను అండగా ఉంటామని స్పష్టంచేశారు. యువత రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఏటూరి రవికు మార్, కె.కృష్ణారెడ్డి, నెల్లూరుజిల్లా పవన్‌కళ్యాణ్ యువత అధ్యక్షులు హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకే జెవివి పోటీలు



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందిం చేందుకు జనవిజ్ఞాన వేదిక పోటీలు నిర్వహిస్తుందని జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. జెవివి ఆధ్వర్యంలో మంగళవారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో 19 పాఠశాలలకు సంబంధించిన వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రారంభించి బెజవాడ మాట్లాడారు. తరతరాలుగా మానవ ప్రగతిలో విజ్ఞాన శాస్త్రం పోషించిన పాత్రపై అవగాహన కల్పించారు. మూఢ నమ్మకాల బారినపడ్డవద్దని ఆయన పిలుపునిచ్చారు. జెవివి కార్యదర్శి హరనాథ్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పదం మానవ ప్రగతికి సోపానం అనే అంశంపై జూనియర్లకు, విజ్ఞాన శాస్త్ర పరంగా మానవుడు దాటిని మైలురాళ్లు-సాధించిన విజయాలు అనే అంశంపై సీనియర్లకు వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో 47 మంది జూనియర్లు, 53 మంది సీనియర్లు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి బాధ్యులు చాకలకొండ శారద, ఖాదర్‌బాషా, హరినారపరెడ్డి, ఎ.రమణయ్య, వెంకయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు. న్యాయనిర్ణేతలు ఇచ్చిన మార్కుల ఆధారంగా గెలుపొందిన విజేతల వివరాలను పాఠశాలలకు పంపుతామన్నారు. 15వ తేది కాలుష్య కారకాల నివారణ-ఆరోగ్యకర జీవనానికి మూలం అనే అంశంపై సీనియర్లకు, మతంకన్నా మానవత్వం మిన్న అన్న అంశంపై జూనియర్లకు చిత్రలేఖనం పోటీలు వుంటాయని తెలిపారు.

## ఎపి ప్రభుత్వ సలహాదారు సజ్జలతో మెట్టుకూరి బేటి

**రాపూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డిని మంగళవారం ఉదయగిరి నియోజకర్గం పరిశీలకుడు, ఎన్‌డిసిసిబిమాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి బేటి అయ్యారు. అలాగే నెల్లూరు రీజనల్ కో ఆర్డినేటర్, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డితోను మెట్టుకూరు ధనుంజయ రెడ్డి బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఇద్దరు నాయకులను విడివిడిగా కలుసుకొని శాలువా కప్పి,బోకేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో పలు రాజకీయ విషయాలను చర్చించినట్లు తెలిసింది. ఇటీవలే మెట్టుకూరుధనుంజయ రెడ్డికి ఉదయగిరి నియోజకవర్గం పరిశీలకునిగా నియమిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే, ఈ క్రమంలో ఆయన పార్టీలోని ఇద్దరు అగ్రనాయకులను కలవడం ప్రాధాన్యత సంతరించుకోంది.

## సియం జగన్‌ను కలిసిన కర్ణాటక పీఠాధిపతితో కావలి ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సియం జగన్‌ను కర్ణాటక కాగినలే కనకదాసు గురుపీఠ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ నిరంజనానందపురి మహాస్వామి, కర్ణాటక పురపాలక శాఖా మంత్రి యం.టి.బి.నాగరాజు, మాజీ మంత్రి హెచ్.యం.రేవణ్ణా, కర్ణాటక వెనుకబడిన కులాల ఫెడరేషన్ అధ్యక్షులు బి.కె.రవి, రాష్ట మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ఉషాశ్రీ చరణ్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మంగళవారం కలిశారు. సియం జగన్‌ను పీఠాధిపతి, తదితరులు ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సియం జగన్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తిరుమలలో కనకదాసు గురుపీఠం నిర్మించేందుకు అవసరమైన ఒక ఎకరా భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల క్షేత్రంలో తమ కురబ సామాజిక వర్గానికి సంబంధించి ఇప్పటి వరకు మఠం లేదని తెలిపారు. లక్షలాది మంది స్వామి వారి భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని పీఠాధిపతి తెలిపారు.

## జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి



**చేజర్ల, ఫిబ్రవరి14ప్రభాతవార్త:** జ్వరాలపట్ల అప్రమ త్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెల్లూరు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ హరికృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మాముడూరులో నిర్వహించిన కిమ్స్ ఉచి తవైద్యశిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. దోమల ఉధృతి వలన ఈ జ్వరాలు సోకుతున్నాయన్నారు. జ్వరం సోక డం వలన కాళ్ళు, కీళ్ళ నొప్పులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరికొన్ని చోట్ల టైఫాయిడ్, మరి కొంతమందికి డెంగ్యూ జ్వరాలు సోకుతున్నాయన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి సరైన మందులు వాడి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. మాముడూరులో నిర్వహించిన వైద్యశిబిరంలో సుమారు వందకు పైగారోగులు హాజరయ్యారన్నారు. అన్ని రకాల వ్యాధులకు సంబంధించి పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని , ఎప్పటికప్పుడు వైద్యులను సంప్ర దించాలని ఆయన సూచించారు. ఈకార్యక్ర మంలో ఆసుపత్రి పిఆర్‌ఒ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్‌బ్యాట్మెంటన్‌లో పాల్గొన్న క్రీడాకారులు



**గుడ్లూరు, ఫిబ్రవరి14, ప్రభాతవార్త** 66వ నేషనల్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్‌షిప్ టీములు గుడ్లూరు మండలం చేవూరులో భగవాన్ శ్రీ రామదాసు ఆశ్రమంలో 18వ తేదీ వరకూ కోచింగ్ నిర్వహించడం జరిగుతుంది. పిల్లలకు ప్రత్యేక శిక్షనిస్తూ 16వ తేదీనుండి 20వ తేదీ వరకూ తెలంగాణాలోని మంచిర్యాలలో జరగబోయే నేషనల్ ఛాంపియన్షిప్‌లో ఈ టీమ్‌పాల్గొంటారు. అందులో భాగంగా శ్రీరామదాసు ఆశ్రమంలో ఆశ్రమ నిర్వహకులు హనుమంతురావు చౌదరి సమక్షంలో అందరికీ దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామదూత ఆశ్రమ నిర్వహకులు హనుమంతు చౌదరి, శ్రీనివాసులు, జాతీయ క్రీడాకారుడు గణేష్ పాల్గొన్నారు. ఈ టీములకు కోచ్‌గా పి.మురళి, మల్లికా, శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారు.

## వివేక హత్యకేసులో నిందితులకు శిక్షపడకుంటే...
## రాష్ట్రం రక్తచరిత్రతో ముందుకుపోతున్నట్లే



జలదంకి, ఫిబ్రవరి14, ప్రభాతవార్తః రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత బాబాయి వివే కానందరెడ్డి హత్యకేసులో నిందితులకు శిక్షపడకుంటే ఆంధ్రప్రదేశ్ రక్తచరిత్రతో ముందుకుపోతుందని టి.డి .పినేత జట్.పి మాజీచైర్మన్ చెంచల్‌బాబుయాదవ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీకార్యాలయంలో మంగళవారం జగనాసుర రక్తచరిత్ర పోస్టర్‌ని చెంచల్‌బాబుయాదవ్ తనచేతుల మీదుగ ఆవిష్కరించారు. మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి తీరుపై మండిపడ్డారు. వివేకానందరెడ్డి దారుణహత్యగావింపబడితే దానిని తప్పుదోవపట్టించేందుకు పన్నిన కుయు క్తులపై యావత్ రాష్ట్రంతోపాటు దేశ ప్రజలందరు నివ్వెరపోయారని అన్నారు. ఆరోజు రాజకీయ లబ్దిపొం దేందుకు ఆనిందను ప్రతిపక్షంపై మోపి నీచసంస్కృతికి తెరతీశాడని దుయ్యబట్టారు. సి.బి.ఐ నిష్పక్షపాతంగ దర్యాప్తుజరిపి నిగ్గుతేల్చేపనిలో ముందుకుపోతుందని అన్నారు. త్వరలోనే సూత్రదారులు, పాత్రదారులంద రికి శిక్ష పడకతప్పదని చెప్పారు. ఒక్కఅవకాశమని అభ్యర్థించి గద్దెనెక్కిన ముఖ్యమంత్రిని ప్రజలందరు ఏవగించుకుంటున్నారని ఆయన పాలనకు తెరదించేందుకు ఎపుడెపుడాని ఆతృతగ ఎదురుచూస్తున్నారని అన్నారు. అందుకే రాష్ట్రానికి ఇదేఖర్మ అన్న కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ శ్రీకారంచుట్టిందని జలదంకి మండలంలో ఈకార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టేందుకు పార్టీ శ్రేణులు నిమగ్నమైవున్నారని కావున ప్రజలు దీనిని విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్.సి సెల్ అద్యక్షుడు కాకి ప్రసాద్‌మాట్లాడుతు వివేకానందరెడ్డి హత్య అనంతరం జరిగిన ఫోన్‌కాల్స్ డేటాను బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. ఎం.పి అవినాష్‌రెడ్డితోపాటుసహకరించిన అందరికి శిక్ష ఖాయమని అపుడుగాని సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి అసలు రూపు బహిర్గతమౌతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్‌నేత వంటేరు జయ చంద్రారెడ్డి ,నేతలు పూనూరు భాస్కర్‌రెడ్డి, మాదిరెడ్డి సుబ్బారెడ్డి, మందపల్లి మాల్యాద్రి, పచ్చా పెంచల్‌నాయుడు పాల్గొన్నారు.

## మహిళల జీవనోపాధి పెంపునకుపెరటికోళ్ళ పెంపకం



**జలదంకి, ఫిబ్రవరి14, ప్రభాతవార్తః** మహిళల జీవనోపాది పెంచేందుకు పెరటికోళ్ళపెంపకం ఎంతో దోహదపడుతుందని ఆపదక జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ భానుప్రసాద్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో మంగళవారం పొదుపు మహిళలకు పెరటికోళ్ళను అందజేశారు. ఈసందర్బంగ అయన మాట్లా దు తుగ్రామీణ మహిళల జీవనోపాదితోపాటు పుష్కల ఆదాయంతో కుటుంబాలు వృద్దిచెందుతాయన్నారు. దీనిని అందరు సద్వినియోగంచేసుకొని అబ్దిపొందాలని పిలుపునిచ్చారు. మండలంలో మొత్తం వంద యూనిట్లకు కోళ్ళను అందజేస్తున్నట్లు ఆయన వివరించారు ఎ.పి.ఎం శ్రీధర్, సి.సి ప్రసాద్, పొదుపు లీడర్లు పాల్గొన్నారు.

## జగనాసుర రక్త చరిత్రకు ఇక కాలం చెల్లింది !



**కావలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'జగనాసుర రక్త చరిత్రకు' ఇక కాలం చెల్లిందని, రాష్ట్రంలో ప్రజల ధన,మాన,ప్రాణాలకు రక్షణ లేదని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి టిడిపి కార్యాలయంలో మం గళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగనాసుర రక్త చరిత్ర కరపత్రాలను ఆవిష్కరించి వాటిని చూపిస్తూ మాలేపాటి మాట్లాడారు. వైఎస్ వివేకాను అతిక్రూరంగా గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటన జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికీ నిందితులను ఎందుకు శిక్షించలేదో అర్థం కావడం లేద న్నారు. వివేకా హత్య జరిగిన రాత్రి 3 గంటల సమయంలో పిఎ నవీన్ సమక్షంలో జగన్మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిలు అవినాష్‌రెడ్డితో మాట్లాడింది వాస్తవమా కాదా అని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి నీలో నిజాయితీ వుంటే కాల్‌డేటాను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. వివేకా హత్య కేసులో సిబిఐ విచా రణని జగన్మోహన్‌రెడ్డే అడిగారన్నారు. అయితే ఇప్పుడు విచారణ పక్కన పెట్టారన్నారు. ఈ సందేహాలతోనే అసలు నేరస్తులు ఎవరో ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఈ హత్యా రాజకీయాలు పోవాలంటే రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆయన ప్రజ లకు పిలుపునిచ్చారు. సొంత బాబాయినే హత్య చేయించిన జగన్‌రెడ్డి తల్లి, చెల్లిని కూడా పక్కన పెట్టార న్నారు. ఈ విషయాలు రాష్ట్ర ప్రజలందరికి తెలుసునన్నారు. ప్రశ్నిస్తే దాడులు, కేసులు పెట్టి భయభ్రాం తులకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డిని ఇంటికి పంపేందుకు సంసిద్ధంగా వున్నారని మాలేపాటి తెలిపారు.

**మున్సిపల్ కమిషనర్ 17 కోట్లు దండి ఎమ్మెల్యేకి ఇచ్చారంట...** కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డిని ఎట్టకేలకు కావలి నుంచి సాగనంపారని ఆయన పాలనలో కావలి పట్టణంలో రకరకాల పద్దతుల్లో దండిన 17 కోట్ల రూపాయలు కావలి ఎమ్మెల్యేకు ఇచ్చాడంట అని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్ మున్సిపల్ స్పెషలాఫీసర్‌గా వ్యవహరిస్తూ మాట్లాడిన మాటలు ఎంతో వాస్తవంగా వున్నాయని కితాబునిచ్చారు. కావలి మున్సిపాల్టీలో ప్రక్షళన చేపడతానని ఆలస్యంగానైనా ఆర్డీవో చెప్పడం స్వాగతించాల్సిన విషయమన్నారు. శానిటేషన్ అధ్వానంగా మారిందని, పందులు, కుక్కలు, దోమలు ప్రజల్ని పట్టిపీడుస్తున్నాయని ఆయన వాస్తవాలు చెప్పడం అభినం దనీయమన్నారు. ఎటువంటి అభివృద్ధి నోచుకోలేదని సాక్షాత్తు మున్సిపల్ స్పెషలాఫీసర్ అయిన ఆర్డీవో ఒప్పుకోవడాన్ని మెచ్చుకుంటున్నానన్నారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో జరిగిన అవినీతి అక్రమాలపై విచా రణ జరిపి సత్యశీలతను నిరూపించుకోవాలని మాలేపాటి కోరారు. కావలి పట్టణంలో ఎక్కడో ఒక చోట దో మలు మందు చల్లి పట్టణమంతా సస్యశ్యామలంగా వుందని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పడం హాస్యా స్పదంగా వుందన్నారు. ఇప్పటికైనా పట్టణ పరిశుభ్రత, తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలతో పాటు దోమల, పందుల నిర్మూలనకు చర్యలు చేపట్టి కొంత మేరకైనా మంచి పని చేయాలని కావలి ఎమ్మెల్యేని కోరుతున్నామన్నారు.

**టిడిపి కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు...** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని కావలి ఎమ్మెల్యేకు మాలేపాటి హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ 37వ వార్డు నివాసి శ్రీకాంత్ నిన్నటి రోజున తుమ్మలపెంట రోడ్డులో ప్రయాణిస్తూ అధ్వానంగా వున్న రోడ్డును చూసి సోషల్ మీడియాలో నాయకుల తీరును విమర్శించాడని మాలేపాటి తెలిపారు. దీనిపై ఆగ్రహించిన ఎమ్మెల్యే పోలీసులకు హుకుం జారీ చేసి తెల్లవారుజామున 4 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీకాంత్‌ను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో బంధించారన్నారు. ఇదెక్కడి సంప్రదాయమన్నారు. వైసిపి నాయకులకు పోలీసులు తొత్తులుగా పనిచేయవద్దని, ఇబ్బందులు పడతారని మాలేపాటి తెలిపారు. ఈ విషయం తెలుసుకొని శ్రీకాంత్ నివా సానికి వెళ్లి పరామర్శించి నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. టిడిపి కార్యకర్తల జోలికి వస్తే చూ స్తూ ఊరుకోనని మాలేపాటి హెచ్చరించారు. చేతనైతే ఎమ్మెల్యే తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేపట్టాలే కానీ సామాన్యులపై పోలీసులను అడ్డంపెట్టుకొని నీచమైన పనులకు దిగజారడం మంచిపద్దతి కాదని హెచ్చరించారు. వీలైతే వైసిపి కార్యకర్తలను కాపాడుకోవాలని ఎమ్మెల్యేకు తెలిపారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యు లకు ఎల్లవేళలా అండగా వుంటానని ఎటువంటి ఆపద తలపెట్టినా సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మైనార్టీ విభాగం కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి షేక్ మస్తాన్, కార్యదర్శి ఖాదర్‌బాషా, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలగురుస్వామి, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, పట్టణ రైతు విభాగం అధ్యక్షులు చిట్టాబత్తిన మాల్యాద్రి, 31వ వార్డు ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, నాయకులు ఉప్పాల మాల కొండయ్య, గోసు రవియాదవ్, సింగమనేని హరిబాబు, పులివర్తి రవీంద్ర, మనోహర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వేపినాపి పిహెచ్‌సి వైద్య సిబ్బంది క్యాన్సర్ అవగాహనా ర్యాలీ




**రాపూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో మంగళవారం వేపినాపి పిహెచ్‌సి వైద్య ధికారి డాక్టర్ వి.వి.ఎస్ ధర్మేంద్ర వారి సిబ్బంది క్యాన్సర్‌పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సైక్లింగ్ చేయడం, వంటి వాటి ద్వారా గుండె జబ్బులు, రక్తపోటు, షుగర్ వంటి జబ్బులను నియంత్రించవచ్చని వైద్యాధికారి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే సైక్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి హెల్త్ పూపర్‌వైజర్ లింగమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్‌లు, హెల్త్ వెల్నెస్ సెంటర్ సిహెచ్‌ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాయామంతో మంచి ఆరోగ్యం




**చేజర్ల, ఫిబ్రవరి14ప్రభాతవార్త:** వ్యాయామం చేయడం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని చేజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రమీలారాజకుమారి , డాక్టర్ ఎస్.కె.మెహతాబ్‌లు పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో సైకిల్‌ఫర్‌హెల్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైకిల్ తొక్కడం వలన మంచి ఆరోగ్యంగా ఉంటామని వైద్యులు పేర్కొన్నారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, లైఫ్ స్టైల్‌పై అవగాహన, ప్రనతి రోజు వాకింగ్, యోగా, ఎక్సర్‌సైజ్‌లు చేయడం వలన మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని , మత్తుపదార్థాలను వాడడం వలన క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. బయట దొరికే జంక్‌ఫుడ్‌లను వాడవద్దన్నారు. తద్వారా అనేక రకాల వ్యాధుల బారినపడే ప్రమాదం ఉందన్నారు. మంచి ఆహార నియమాలను పాటించడం , పనిఒత్తిడిని తగ్గించుకోవడం వలన సరైన ఆరోగ్యాన్ని పొందవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రయ్య, పిహెచ్‌ఎన్ ఎ.వి.రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు , పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై నేడు సర్వసభ్య సమావేశం

**సైదాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి ప్రణాళికపై ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.